# అక్కా పిన్ని అంటూ రూ.కోట్లతో జంప్..? కిలాడి లేడి బాగోతాలు.

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




తెలుగు రాష్ట్రాల్లో మోసాలు మరీ పెరిగిపోతున్నాయి రొటీన్‌గా చోరీ చేయడం కంటే స్కెచ్ వేసీ మరీ చోరీలకు పాల్పడుతున్నారు. దొంగతనాలు, స్కాములు ఇవి మాత్రమే కాకుండా ఎలా వీలైతే అలా మోసాలకు పాల్పడుతున్నారు. మగవాళ్లకు తీసిపోకుండా ఆడవాళ్లు కూడా నమ్మించి మోసం చేస్తున్నారు. కొందరు కిలేడీలు పెళ్లిళ్లు చేసుకొని భర్తను చంపి డబ్బునంతా స్వాహా చేస్తుంటే..మరికొందరు వింత వింత ఆలోచనలతో డబ్బును లూటీ చేసే పనిలో పడ్డారు. రూ.కోట్లు కొల్లగొడుతూ అక్కడినుంచి చెక్కేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి ఘటనే ఒకటి వెలుగు చూసింది. ఏడాదిపాటు నమ్మకంగా ఉండి, డబ్బు మళ్ళీ తిరిగి ఇస్తానని నమ్మించి రూ.కోట్లు కొల్లగొట్టి అక్కడినుంచి ఓ ఖిలాడీ లేడి చెక్కేసిన ఘటన ఇది.
బాగా డబ్బులు ఉన్న ఇళ్ల పక్కనే రెంట్‌కి ఉండటం, తియ్యగా మాటలు కలుపుతూ బంధుత్వం ఏర్పాటు చేసుకోవడం, అక్కా, పిన్నీ అంటూ డబ్బున్న వారికి దగ్గర అవుతూ ఈ లేడీ మోసం చేస్తుంది. వారికి అవసరం ఉన్నా లేకున్నా సాయం చేస్తూ వాళ్లకు తనపై నమ్మకం కలిగేలా చేస్తుంది. చుట్టుపక్కల వాళ్లందరికీ తాను మంచిదని నమ్మిస్తుంది. డబ్బున్న మహిళలకు ఎర వేస్తూ వాళ్ళతో కొన్నాళ్ల పాటు నమ్మకంగా ఉంటుంది. వడ్డీకి ఇస్తానని, మళ్ళీ తిరిగి డబ్బులు ఇస్తానని, తాను బిజినెస్ చేస్తే లక్షకు రెండు లక్షలు వస్తాయని నమ్మించి డబ్బున్న వాళ్ళ దగ్గరనుంచి రూ.లక్షలు కాదు కాదు ఏకంగా రూ. కోట్లే కాజేసింది. ఈ వింత బాగోతం హైదరాబాద్‌లో వెలుగుచూసింది. ఒక్కొక్కరి దగ్గర పట్టుమని 10 నెలల కాలం కూడా ఉండకుండా జాగ్రత్తగా డబ్బులతో ఎస్కేప్ అవుతుంది. మొదట ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో విద్య అనే మహిళ మోసాలకు పాల్పడుతూ వచ్చింది. ఆనోటా ఈ నోటా పాకి ఈమె గురించి అక్కడ అందరికి తెలియడంతో, ఏకంగా హైదరాబాద్‌కు మకాం మార్చింది.ఇక్కడ డబ్బున్న వాళ్ళు బాగా ఉంటారని, డబ్బున్న మహిళలకు గాలం వేసి రూ.కోట్లు కొల్లగొట్టాలని భావించి తన మోసపూరిత వ్యూహాన్ని అమలు చేస్తూ వస్తుంది. తిరుపతికి చెందిన మహిళ విద్యకు మాటల గారడీతో మహిళలను బుట్టలో వేయడం వెన్నతో పెట్టిన విద్య. తమకు పెద్ద పెద్ద పరిచయాలు ఉన్నాయని చెప్పి తాను వ్యాపారాలు చేస్తానని చెప్పి పెద్ద ఎత్తున అప్పులు చేసి మెల్లగా జారుకుంటుంది. బాధితులు తమ డబ్బు తమకు ఇవ్వాలని ప్రశ్నించగా.. రౌడీలతో కొట్టించినట్లు ఆరోపణలు ఉన్నాయి. తమకు న్యాయం చేయాలని, పోలీసులు ఈ ఖిలాడీ లేడి అకృత్యాలపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# రూరల్ డెవలప్మెంట్ సొసైటీ బాల్యవివాహాలకు వ్యతిరేకంగా వనపర్తి,జోగులాంబ గద్వాల ,మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా ప్రచారం ప్రారంభించింది.

ఉదయం న్యూస్ వనపర్తి.



అక్టోబర్ 11 2025 నాడు అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లాలోని కొత్తకోట మండలం లోని ఆమడబాకుల గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికల హక్కులు మరియు రక్షణ, స్వేచ్ఛ మొదలగు అంశాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ చిన్నమ్మ తామస్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ,భారతదేశం యొక్క భవిష్యత్తు నేటి బాలల స్థితిగతులపై ఆధారపడిందని పేర్కొన్నారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు మరియు విద్యార్థులకి బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరించారు ఈ చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి మరియు 21 సంవత్సరాల లోపు అబ్బాయికి వివాహం చేయడం చట్టరీత్యా నేరం దీన్ని అతిక్రమించిన వారికి రెండు సంవత్సరాల జైలు శిక్ష లేదా ఒక లక్ష రూపాయల వరకు జరిమానా లేదా జైలు శిక్ష మరియు జరిమానా రెండు విధించే అవకాశం ఉంది అని వివరించారు. రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను మరియు మానవ హక్కులను సంపూర్ణంగా పొందాలని ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రేరణ కలిగించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలతోఅదేవిధంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి పత్రికా విలేకరులకు ఈ క్రింది విధంగా వివరించారు. బాలల హక్కుల రక్షణ మరియు బాల్యవివాహాల నిర్మూలన కోసం వనపర్తి జిల్లా, జోగులాంబ గద్వాల్ మరియు మహబూబ్నగర్ జిల్లా లో పనిచేస్తున్న రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఐఏఎస్ కి, బి సంతోష్ ఐఏఎస్ కి ,విజయేంద్ర బోయి ఐఏఎస్ కి ఒక వినతిపత్రాన్ని సమర్పించబోతున్నారు .ఈ వినతిపత్రంలో దీపావళి నుండి గణతంత్ర దినోత్సవం (జనవరి 26-2026) వరకు జిల్లాలో విస్తృతమైన మరియు సమగ్రమైన బాల్యవివాహాల వ్యతిరేక ప్రచారం నిర్వహించేందుకు జిల్లా పరిపాలన యంత్రాంగం మద్దతు ఇవ్వాలని కోరింది.వినతిపత్రంలో పేర్కొన్నదేమనగా, భారత ప్రభుత్వం ప్రారంభించిన "బాల్యవివాహ రహిత భారతం" (%Child Marriage Free India%) ప్రచారం నవంబర్ 27 - 2025 నాటికి ఒక సంవత్సరం పూర్తిచేసుకోబోతుంది. ఈ సందర్భంలో, వనపర్తి జిల్లా, జోగులాంబ గద్వాల జిల్లా, మహబూబ్నగర్ జిల్లా లో ఈ ప్రచార విజయాన్ని మరింత వేగవంతం చేయడానికి జిల్లా పరిపాలన ఆధ్వర్యంలో ప్రత్యేక జిల్లాస్థాయి కార్యక్రమాన్ని చేపట్టడం అవసరమని సూచించింది. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ తెలిపిందేమనగా, ఇప్పటివరకు ఈ ప్రచారం విజయవంతమైనప్పటికీ, బాల్యవివాహం ఇంకా వనపర్తి జిల్లా మరియు జోగులాంబ గద్వాల జిల్లా మరి మహబూబ్నగర్ జిల్లా లో ఒక ప్రధాన సమస్యగానే కొనసాగుతోంది. కాబట్టి, ఈ సమగ్ర ప్రచారం ద్వారా 'బాల్యవివాహ రహిత వనపర్తి, గద్వాల ,మహబూబ్నగర్ జిల్లా లక్ష్యాన్ని త్వరలోనే సాకారం చేయవచ్చని పేర్కొంది.రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అనేది జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (%Just Rights for Children - JRC%) అనే దేశవ్యాప్తంగా 450 జిల్లాల్లో, 250కిపైగా ఎన్‌జీఓలతో పనిచేస్తున్న అతిపెద్ద నెట్‌వర్క్ భాగస్వామి. ఇది బాలల హక్కుల రక్షణ మరియు అభివృద్ధి కోసం కృషి చేస్తోంది.ప్రచార విజయానికి ప్రభుత్వ పరిపాలన మరియు పునాదిస్థాయి సంస్థల భాగస్వామ్యం అత్యవసరమని ప్రాముఖ్యత చెబుతూ, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ చిన్నమ్మ తామస్ అన్నారు 'బాల్యవివాహ రహిత భారతం' ప్రచారం విజయానికి ప్రధాన కారణం చట్టాన్ని కఠినంగా అమలు చేయడం. దీని వల్ల ప్రజల్లో స్పష్టమైన అవగాహన మరియు మనోభావ మార్పు చోటుచేసుకుంది. ఈ ప్రచారం విజయం నిరూపించింది %-% ప్రభుత్వం మరియు సమాజం సంకల్పంతో కలిసి పనిచేస్తే బాల్యవివాహాలను పూర్తిగా నివారించడం సాధ్యమే. ప్రభుత్వ, పోలీసు మరియు పరిపాలనా మద్దతుతో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ గత రెండు సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా దాదాపు నాలుగు లక్షల బాల్యవివాహాలను ఆపగలిగింది."
వినతిపత్రంలో జిల్లా పరిపాలనకు ఈ క్రింది చర్యలను తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది:వివాహాలు నిర్వహించే పూజారులు, మౌల్వీలు, పాస్టర్లు వంటి మతపెద్దలు మరియు బ్యాండ్‌లు, వివాహమండప యజమానులు, కేటరింగ్ సేవాదారులు వంటి సేవాపరులు బాల్యవివాహాలకు ఎటువంటి సహకారం అందించినా అది చట్టపరమైన నేరం అవుతుందని తెలియజేస్తూ సర్క్యులర్ జారీ చేయాలి.గత ఏడాది కాలంలో బాల్యవివాహాలు జరగని లిలిగ్రామ పంచాయతీలను 'బాల్యవివాహ రహిత పంచాయతీలు' గుర్తించి వచ్చే సంవత్సరం వాటిని అధికారికంగా ప్రకటించాలి.

# పప్పుశనగ విత్తనాల పంపిణీ

తెలుగురైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాకర్ల లక్ష్మీనారాయణ.




పత్తికొండ నూర్ (ఉదయం న్యూస్)

పత్తికొండ లోని నెంబర్ 3 సచివాలయం పక్కన రైతు సేవా కేంద్రంలో,పత్తికొండ శ్యాంకుమార్ ఆదేశాల మేరకు సబ్సిడీ పప్పు శెనగ విత్తనాలు పంపిణీ చేసిన తెలుగురైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాకర్ల లక్ష్మీనారాయణ. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం క్వింటాలుకు రూ. 7800 ధరలో రూ. 1950 సబ్సిడీ అందిస్తుండగా, రైతులు రూ. 5850 చెల్లించి విత్తనాలు పొందారు. రైతులు ఈ సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం రైతులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ సభలను బ్రాహ్మణ బంధువులువిజయవంతం చేయండి...

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



కర్నూల్ జిల్లాలో ప్రధాని మోడీ సభలను బ్రాహ్మణ బంధువులువిజయవంతం చేయండి.... బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులుకె. పి. వి. సుబ్బారావు....
ఆళ్లగడ,అక్టోబర్ 13, కర్నూల్ జిల్లాలో ప్రధాని నరేంద్ర మోడీ సభను ఉమ్మడి కర్నూల్ జిల్లా బ్రాహ్మణ బ్రాహ్మణులు విజయ వంతం చేయండి అని బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు కె.పి.వి. సుబ్బారావు పిలుపునిచ్చారు.ఆయన సోమవారం నాడు ఆళ్లగడ్డ లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ,ఈ నెల 16 న కర్నూల్ జిల్లాకుప్రధాని మోడీ వస్తున్నందున ఏర్పాటు చేసిన సభలో ఉమ్మడి కర్నూల్ జిల్లాలోని బ్రాహ్మణ బంధువులు అందరూ పాల్గొనాలని ఆయన కోరారు..



## చాగలమరి.టీచరుగా డ్వెవర్ కుమారుడు

ఉదయం న్యూస్ చాగలమర్రి

చాగలమర్రి లోని భూమా నగర్ కాలనీకి చెందిన ఎస్ కరీముల్లా కుమారుడు రసూల్ టీచర్ గా ఎంపికయ్యారు. ఉపాధ్యాయ వృత్తిపై మక్కువతో డీఎస్సీ పరీక్ష రాశారు. మొట్టమొదటి అటెంటూ తోనే గవర్నమెంట్ ఉద్యోగం సాధించాడు. ఇటీవల విడుదల చేసిన ఫలితాలలో 51 వ ర్యాంకు సాధించి స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ ఉద్యోగం సాధించాడు. పోస్టింగ్ రామిరెడ్డి పల్లె కడప జిల్లాలో విధులు నిర్వర్తన అపాయింట్మెంట్ ఆర్డర్ పొందారు. ఆయనను కుటుంబ సభ్యులు పలువురు అభినందించారు. తాను కష్టపడి చదివి ఫలితాన్ని సాధించాడు అని పలువురు, కాలినివాసులు బంధువులు తదితరులు అభినందించారు.

## సంక్రాంతి నుంచి శ్రీశైలానికి హెలికాప్టర్ సేవలు!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




తెలంగాణ హెలీ టూరిజానికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ శ్రీకారం చుట్టనుంది. హైదరాబాద్ - శ్రీశైలం వెళ్లేందుకు హెలికాప్టర్ సేవలను వచ్చే ఏడాది సంక్రాంతి నుంచి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. నల్లమల అడవి మీదుగా గంట పాటు ఈ ప్రయాణం సాగనుంది. ఇది సక్సెస్ అయితే ఉమ్మడి వరంగల్ లోని రామప్ప, లక్నవరానికీ విస్తరించాలని యోచిస్తోంది. ఈ సేవల కోసం బుకింగ్ యాప్ లేదా వెబ్సైట్ తీసుకురానుంది.

# దోమలు వృద్ధి చెందకుండా అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో నేడు ప్రత్యేక డ్రైడే నిర్వహించాలని

జిల్లా కలెక్టర్ కె హైమావతి అధికారులను ఆదేశించారు

సిద్ధిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



సోమవారం కలెక్టరేట్లో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. వర్షాల ప్రభావంతో దోమలు అధికంగా వృద్ధిచెంది విద్యార్థులపై ప్రభావం చూపకుండా అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో పంచాయతీ మరియు మున్సిపల్, వైద్యానికి శాఖ సహకారంతో మంగళవారం డ్రై డే నిర్వహించి నిలవనీటిని పారబోయాలని, ఫాగింగ్ చేయాలని అన్నారు. జిల్లాలోని చాలా పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనంలో సాంబారుకు బదులు పచ్చిపులుసు పెడుతున్నారని, కచ్చితంగా మెనూ ప్రకారం ఆహారం అందించాలని ఆదేశించారు. వరి, మొక్కజొన్న, పత్తి తదితర పంటలు కోతకు వచ్చాయని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని వసతులను సమకూర్చి కొనుగోలు సరిగా జరిగేలా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. అదేవిధంగా పంటల వారీగా ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ కూడా త్వరగా పూర్తిచేయాలని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఆర్టిఐ వారోత్సవాల నిర్వహించాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వేగం పెంచాలని, నిర్మాణాలు పూర్తయిన సబ్ సెంటర్లు, పీహెచ్సీల ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షర్మిల కుమారుడికి పోటీగా జగన్ కుమార్తె?

అమరావతి, ఉదయం న్యూస్



నిప్పులేనిదే పొగ రాదని అనుకోవాలన్నట్లుగా ఇప్పుడు జగన్ మోహన్ రెడ్డి లండన్ పర్యటనకు, ఆయన కుమార్తెల రాజకీయ ఆరంగేట్రంపై చర్చ ప్రారంభించారు. వచ్చే ఎన్నికల్లో అవినాష్ రెడ్డికి బదులుగా జగన్మోహన్ రెడ్డి కుమార్తెల్లో ఒకరిని పోటీకి నిలబెట్టే అవకాశం ఉందని కొంత మంది సోషల్ మీడియాలో ప్రచారం ప్రారంభించారు. వైఎస్ కుమార్తెల గురించి సమాచారం పూర్తిగా ఎప్పుడూ బయటకు రాదు. లో ప్రొఫైల్ మెయిన్‌టెయిన్ చేస్తూంటారు. చదువులు పూర్తి అయినా వారు లండన్‌లోనే ఉంటున్నారు.
ఎక్కువ సార్లు వారే ఇండియా వస్తూంటారు. పరిమిత సందర్భాల్లో మాత్రం జగన్, భారతి వెళ్తూంటారు. ఇప్పుడు కూడా లండన్ కే వెళ్లారు. పదిహేను రోజుల పాటు యూరప్ లో పర్యటిస్తారు. ఇటీవల షర్మిల కుమారుడు రాజారెడ్డిని రాజకీయాల్లోకి తీసుకు రావాలని నిర్ణయించారు. తనతో పాటు రాజకీయ పర్యటనలకు తీసుకెళ్తున్నారు. రాజారెడ్డి ఖచ్చితంగా రాజకీయాల్లోకి వస్తారని ఆయనే వైఎస్ వారసులని షర్మిల నేరుగా ప్రకటించారు. ఇలాంటి సమయంలో వైఎస్ రాజకీయ వారసత్వంపై చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది.ఈ క్రమంలో తన పిల్లలు రాజకీయంగా వారసత్వాన్ని కోల్పోకుండా ఉండాలంటే రాజకీయాల్లోకి తీసుకు రావాలన్న ఆలోచన చేస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి ఆలోచనలు ఎలా ఉన్నాయో ఇంకా బయటకు తెలియలేదు. కానీ రాజకీయంగా తన వారసత్వం ఉండాలని ఆయన కోరుకుంటారనడంలో సందేహం లేదు అందుకే కుమార్తెల్ని ప్రోత్సహిస్తారని అంటున్నారు.

# ఎక్సైజ్ ఆఫీస్ ఎదుట వైసిపి శ్రేణులు నిరసన



పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, అక్టోబర్ 13 :

వైసీపీ అధినేత వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు గురజాల మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి ఆదేశాలతో పిడుగురాళ్ల పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట సోమవారం వైసీపీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, నకిలీ మద్యం పై వెంటనే సీబీఐ దర్యాప్తు చేపించాలని వైసీపీ నాయకుడు డిమాండ్ చేశారు. అనంతరం ఎక్సైజ్ కార్యాలయం సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ మరియు మండలానికి సంబంధించిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# యూనిసెఫ్ కార్యక్రమాలపై సమీక్ష:

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్



యూనిసెఫ్ సహకారంతో రానున్న రోజుల్లో స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా జిల్లాలో చేపట్టే వివిధ కార్యక్రమాలపై ఆ సంస్థ అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమావేశమయ్యారు. ఈనెల 15న గల గ్లోబల్ హ్యాండ్ వాష్ డే, స్వచ్ఛ హరిత విద్యాలయాల నమోదు, అంగన్వాడీలు, ఆరోగ్య కేంద్రాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం మెరుగుపరచడం వంటి విషయాలపై ప్రతినిధులతో చర్చించారు. జిల్లాలో పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. స్వచ్ఛ హరిత విద్యాలయాల నమోదులో భాగంగా జిల్లాలోని పాఠశాలల్లో విజయవంతంగా సాగుతున్న విటమిన్ గార్డెన్ గురించి తెలియజేయాలని అన్నారు.ఈ సమావేశంలో యూనిసెఫ్ వాష్ స్పెషలిస్ట్ ఆర్లికట్టి వెంకటేష్, కన్సల్టెంట్ ఫణీంద్ర, స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా సమన్వయ కర్తలు వేణు, రమేష్ పాల్గొన్నారు.

